


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 11 మే 2025 పేజీలు 8


### ఎర్రమంజిల్‌లోని జలసౌధలో సీతారామ సాగర్ బ్యారేజీ


# సీతారామ ప్రాజెక్టు పురోగతిపై సమీక్షా సమావేశం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎర్ర మంజిల్‌లోని జలసౌధలో శనివారం ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామసాగర్ బ్యారేజీ-సీతారామ ప్రాజెక్టు పురోగతిపై సమీక్షా సమావేశం -ప్రెస్ మీట్ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులు పాల్గొని ప్రసంగించారు.

## పాక్ దుశ్చర్యలను ప్రతి ఒక్కరం తిప్పికొట్టాలి

### హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాకిస్థాన్ దృశ్చర్యలను ప్రతిఒక్క భారతీయుడు తిప్పికొట్టాలని ఎంఐఎం పార్టీ అధినేత , హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ పిలుపునిచ్చారు. శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వసలహాదారుడు షబ్బీర్ అలీ లతో కలిసి ఒవైసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉర్దూ జర్నలిస్టులకు అవార్డులు అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుందని విమర్శించారు. భారతదేశం నుండి విడిపోయిన తరువాత పాకిస్తాన్ ... ఇక్కడి హిందువులకు , ముస్లిం ల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టాలని చూసింది. పెహల్గామ్ లో కుటుంబ సభ్యుల ముందు అతికిరతకంగా హతమార్చారు... అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారు. పాకిస్తాన్ ఆర్మీ సివిలియన్స్ టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని... దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు. భారతదేశ ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని... సైనికులకు అండగా ఉంటామని ఒవైసీ స్పష్టం చేశారు.

### సుందర శోభిత వనంగా

# కైదమ్మ కుంట చెరువు



ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువు పునర్జీవనం లో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను శనివారం కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు దశ దిశ మారుతుందని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.కైదమ్మ కుంట చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుందని, ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుందని అన్నారు. కైదమ్మ కుంట చెరువుకు దశ దిశ మారిందని, ఎన్నో ఏండ్ల సమస్య తీరుతుందని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ మదర్ డేను పురస్కరించుకుని నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేసిన జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేఖ్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కాంచి వెల్ఫేర్ సమితి వ్యవస్థాపకురాలు పరమేశ్వరి శర్మ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మదర్స్ డేను పురస్కరించుకుని జనగాం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేఖ్,తిరుమల బ్యాంకు అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేఖ్, ప్రత్యేకంగా సమితి అధ్యక్షురాలు పరమేశ్వరి శర్మతోకల్సి నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేసి,వారందరికి అంతర్జాతీయ మదర్స్ డే శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వరి శర్మ మాట్లాడుతూ తమ సోసైటీ సామాజీక సేవా కార్యక్రమాల్లో ఏప్పటికి ముందుంటుందని,మదర్స్ డే మాతృమూర్తుల సేవలు ఎంతో ఆమోఘమని,వారి సేవలే,చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో పునాది వేస్తుందన్నారు. చీరల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేఖ్,తిరుమల బ్యాంకు అధ్యక్షులు చంద్రశేఖర్ తదితర ముఖ్య అతిథులందరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు డా.రవీంద్ర గౌర్,ఆంజనేయులు,మోటివేషనల్ ప్రధాత డా. పంకజ్ మెహతా,నిఖిల్ మిశ్రా, రవి ,ప్రవీణ్,రేణుక,ఉషాలుకూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీణా వాదినీ సాహిత్య సమితి ప్రతినిధులుకూడ పాల్గొనితమవంతు సహకారాన్ని అందించారు.

# శ్రీరామ కాలనీ రోడ్లకు మహర్ధశ

★బీటీ రోడ్డు పనులను పరిశీలించిన మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ



జల్‌పల్లి, మేజర్‌న్యూస్ ( మే 10):మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సహకారంతో రామ కాలనీ రోడ్లకు మహర్ధశ వచ్చిందని జల్‌పల్లి మున్సిపాలిటీ 18 వార్డు మాజీ కౌన్సిలర్ కె.లక్ష్మీనారాయణ అన్నారు.ఈ మేరకు శనివారం శ్రీరామ కాలనీలో ప్రారంభమైన బీటీ రోడ్డు పనులకు ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీరామ కాలనీ ప్రధాన రోడ్డు పనులకు 50 లక్షల నిధులు మంజూరు కాగా సీసీ రోడ్డు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ కేఎల్‌ఆర్‌తోనే సాధ్యమని, సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కాలనీ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసందర్భంగా కాలనీ ప్రజల తరపున కెఎల్‌ఆర్‌కు ప్రత్యేక ధన్యవాధాలు తెలిపారు. కార్యక్రమంలో కె.శ్రీకాంత్, జి.శివకుమార్, శ్రీహరి, రమేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా మల్కాజిగిరిలో బీజేపీ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ, ఆలయాల్లో ప్రత్యేక పూజలు

### వీర జవాన్ల త్యాగాలు స్ఫూర్తివంతం చిరస్మరణీయం : బీజేపీ








మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : ఆపరేషన్ సిందూర్ లో ఎనలేని ధైర్య సాహసాలను ప్రదర్శిస్తూ ప్రాణాలకు తెగించి పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా బీజేపీ ఆధ్వర్యంలో మల్కాజిగిరిలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. నేరేడ్ మెట్ నుంచి మల్కాజిగిరి చౌరస్తా వరకూ భారత్ మాతాకీ జై అంటూ బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు బిగ్గరగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు మాట్లాడుతూ...వీర జవాన్ల త్యాగాలు స్ఫూర్తివంతం, చిరస్మరణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట ర్లు శ్రవణ్, గున్నాల సునీత శేఖర్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు ఆర్ కే శ్రీనివాస్, ప్రియతం రామకృష్ణ, శ్రీనివాస్ ముదిరాజ్, గున్నాల చంద్రశేఖర్ యాదవ్, ప్రసన్న కుమారి, డీటీపీ రామకృష్ణ, గోపు రమణారెడ్డి, జై శ్రీరాం కిరణ్, ఉడుత నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 10): షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ప్రార్ధనా మందిరాలు, దేవాలయాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాగంగానే యువనాయకుడు వై మురళియాదవ్ కార్యకర్తలతో కలసి పేదలకు అన్న, వస్త్ర దానాలు చేశారు. పట్టణంలోని రెడ్‌రోజ్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రారంభించారు. పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన రక్తదాన శిభిర కార్యక్రమంలో స్వచ్చందంగా 146 మంది యువకులు రక్తం దానం చేశారు. భారత్ పాక్ యుద్ధ నేపథ్యంలో ప్రాణాలు కోల్పోయిన వీరజవాన్‌లకు వారు నివాళుర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ దేశ సైనికులు యుద్ధంలో పోరాడి తీవ్ర గాయాలవడమే గాక ప్రాణాలు కోల్పోతున్నారని, వారికి అండగా తమ వంతుగా రక్తాన్ని దానం చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. షాద్‌నగర్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత ఎస్.కె.ఆర్ తండ్రికి ప్రముఖుల నివాళులు

★పార్టీలకతీతంగా వివిధ మండలాల నుండి తరలివచ్చిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 10): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి తండ్రి సూధిని నర్సింహ్మారెడ్డి ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు శనివారం మాడ్గుల వాసవి ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిలతో పాటు కల్వకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సూధిని నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ జడ్‌పిటిసిలు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, పగుడాల రవితేజ, అమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, మాజీ ఎంపిటిసిలు కొత్త పాండుగౌడ్, పులికంటి లక్ష్మిలక్ష్మయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, పులికంటి లక్ష్మయ్య, గౌర్రె రవీందర్‌రెడ్డి, కాట్ల యాదయ్య, అంబల్ల జంగయ్యగౌడ్, అందుగుల జయలక్ష్మిరాజు,కాట్రవత్ స్వప్నసురేష్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, ఏఎమ్‌సి డైరెక్టర్లు పల్లె జంగయ్యగౌడ్, జెల్ల రమేష్‌గౌడ్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, కిసాన్‌సెల్ మండల ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, గౌర్రె రాంరెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మసున విష్ణునేత, యువజన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, ఆర్కపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య, మాడ్గుల ఈదమ్మ దేవాలయకమిటి సభ్యులు వరికుప్పల సురేష్‌లతో పాటు కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఏఎమ్‌సి సునితకొండల్‌రెడ్డి కుటుంబీలను పరామర్శించారు.

# 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

షాబాద్ మేజర్ న్యూస్ ( మే 10 ) : సిఐటియు చందనవెల్లి క్లస్టర్ ఆధ్వర్యంలో మే 20 దేశవ్యాప్త సమ్మె కు సంబంధించిన వాల్‌పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూచందన్ వెల్లి పారిశ్రామిక ప్రాంతంలో వలస కార్మికుల యొక్క శ్రమను పరిశ్రమల యాజమాన్యాలు దోచుకుం టున్నా యని కార్మిక శాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని 44 కార్మిక చట్టాలను పునరుద్ధ రించాలని అన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటలకు పెరిగిందని అతి తక్కువ వేతనంతో వలస కార్మికులతో చందన్ వెల్లి పరిశ్రమల యాజమాన్యాలు వలస కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని అనేక ప్రమాదాలు జరిగిన పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 20న దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సం ఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు బ్యాంకు ఉద్యోగులు అందరూ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారని ఆ సమ్మెను చందనవెల్లి పారిశ్రామిక ప్రాంతంలో విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

3

# ఎల్ బి నగర్ లో ఎం జి విండ్సర్ ప్రో ఇ వి కారు ఆవిష్కరించిన పి పి ఎస్ మోటార్స్

## రానున్న కాలం మోటార్ రంగంలో ఎలక్ట్రానిక్ వాహనాలదే బిఏ సీపి కృష్ణయ్య



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎంజి మోటార్ ఇండియా సంస్థ తన విండ్సర్ ప్రోను కారును హైదరాబాద్ ఎల్బీనగర్ లోని పి పి ఎస్ మోటార్స్ ఎంజీ షోరూంలో శనివారం ఆవిష్కరించింది. కార్యక్రమంలో ఎల్బీనగర్ ఏసీ పి కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై నూతన సాంకేతికతో పొందుపరిచిన ఎలక్ట్రానిక్ మోడల్ కారును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వాహనాలంటే ప్రజల్లో కొంత భయం ఉండేదని, కానీ ఇటీవల నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వాతావరణం అనుకూలంగా తట్టుకునే విధంగా వాహనాలను రూపొందించి మార్కెట్లో విడుదల చేస్తున్నారని రానున్న కాలం ఎలక్ట్రానిక్ వాహనాల వాడకం పెరుగుతుందనే అనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. నేటి మార్కెట్ రంగాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లకు అనుకూలంగా రూపొందించి మార్కెట్ రంగంలో అగ్రగామిగా నిలుస్తున్న ఎం జి మోటార్స్ సంస్థను అభినందించారు. జె ఎస్ డబ్ల్యూ ఎన్ జి మోటార్ ఇండియా మేనేజింగ్ భాగస్వామి అనురాగ్ మెహరోత్ర మాట్లాడుతూ మరిన్ని సాంకేతిక, భద్రతా ఫీచర్లతో ఈ కారు బిజినెస్ ప్రయాణ అనుభవాన్ని అందిస్తుందన్నారు. దాంతోపాటు కొత్త 52.0 కేడబు, హెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుందను తెలిపారు. ఎంజీజ్ విండ్సర్కు ఇప్పటికి కస్టమర్ల నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఇప్పుడు ప్రొ సిరీస్ దీని మార్కెట్ పనితీరును మరింత మెరుగుపరుస్తుందన్నారు. రూ 12.49లక్షలు -కమికి రూ.4.5 ఎక్స్ షోరూం ధరతో పాటు మొదటి ?వేల బుకింగ్లకు రూ. 17,19,300 రకు కూడా అందుబాబులో ఉండి ఇటీవల శరవేగంగా మారుతున్న తీరును ఎంజీ విండ్సర్ ప్రో మరింత పెంచనుందన్నారు.

ఇది భారతీయ వాహన అగోలుదారులకు ఈ పద్ధతిని చేరువ చేస్తుంది. ఈ వినూత్నమైన పథకాన్ని 2014 సెప్టెంబరులో తొలిసారి ప్రారంభించారు.

ఎండీ విండ్సర్ ప్రొ మొదటి యజమానికి కంపెనీ జీవితకాల బ్యాటరీ వారంటీ ఇస్తుందనీ పేర్కొన్నారు. దాంతోపాటు జేఎస్ డబ్లు, ఎంజీ మోటార్ ఇండియా సంస్థ వెంట్ విండ్సర్ ప్రొ కోసం తన 160 హామీతో పాటు బైబ్యాక్ ప్రణాళికను అందించనుందన్నారు. ఇది 3 సంవత్సరాలు తర్వాత కూడా కారు విలువలో 60%ను కాపాడుకుంటుందనే హామీ హామీ కస్టమర్లు కల్పిస్తుంది అన్నారు. ఇది తన ఆకర్షణీయమైన విలువ ప్రతిపాదనతో ఖాతాదారుల మనసులు గెలుచుకొందన్నారు. సంప్రదాయేతర కారును అందించడం ద్వారా కొత్తతరం కొనుగోలుదారులకు మేం విజయవంతంగా కనెక్ట్ అయ్యామణి తెలిపారు. ఈ సందర్భంగా పీపీఎస్ మోటార్స్ ఎండీ రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ, 'ఎంజీ విండ్సర్ ఎంజీ మోటర్ ఇండియాకు బ్రహ్మాండమైన విజయాన్ని అందించింది. ఇది దేశంలో అత్యధికంగా అమ్ముడైన ఈవీగా ఎదగిందన్నారు. ఎంజీ విండ్సర్ ప్రొని పరిచయం చేయడం ద్వారా, మేము ఆ విజయంలో ముందుకెళ్తున్నాము చెప్పుకోవటం గర్వంగా ఉందన్నారు. అది చాలా విస్తృతమైన బ్యాటరీ శ్రేణిని అధాస్ వంటి విదేశీ మోడర్న్ సురక్షిత లక్షణాలను వినియోగదారులకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు రూపొందించిన అనేక అనుభుతులను అందిస్తోందన్నారు. తెలంగాణలో మేం ఇప్పటివరకు ఎంజే విండ్సర్ ప్రోకు దాదాపు 225 బుకింగ్స్ పొందాము. విండర్ ప్రోకు తమ అపారి స్పందనకు మా ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా లయన్ డిస్ట్రిక్ 320 హెచ్ గవర్నర్ మనోహర్ రెడ్డి పుట్టిన రోజు వేడుక



కాప్రా, మేజర్ న్యూస్: లయన్ డిస్ట్రిక్ 320 హెచ్ గవర్నర్ ఎన్. మనోహర్ రెడ్డి పుట్టిన రోజు వేడుకను శనివారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా కాప్రా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో, జిల్లా 4వ మెగా సర్వీస్ యాక్టివిటీగా ఎండ నుండి ఉపశమనం కోసం 100 మంది వీధి వ్యాపారులకు గొడుగులను పంపిణీ చేశారు. జీఏటీ,ఆర్ సీలు,జెడ్ సీలు,మైక్రో,క్యాబి నెట్ సభ్యులు,పీఎస్ టీ లు, క్లబ్ సభ్యుల భాగస్వామ్యాన్ని అభినందించారు. దీంతో పాటు ఎస్ వీడీజీఈ లయన్ అశోక్ కుమార్ స్వైన్ కూడా, శారీరకంగా వికలాంగులైన వ్యక్తులకు ఉదారంగా 50 గొడుగులను పంపిణీ చేశారు,

ఈ కార్యక్రమంలో డిజి ఎలెక్ట్ గంప నాగేశ్వర్ రావు,చీఫ్ అడ్వైజర్ పిడిజి లయన్ ఎ లింగారెడ్డి, చీఫ్ అడ్వైజర్ ఈవెంట్స్ పిడిజి లయన్ పి రవీంద్రనాథ్ గుప్తా,డిసిఎస్ కమలాకర్ ముస్త్యాల, డిసిటి ఎస్ పివై రెడ్డి,లయన్ కొత్తపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మాడ్గుల, మేజర్న్యూస్ ( మే 10): ఇంటికి దీపం ఇల్లాలని, మహిళలంతా ఆర్థికంగా ఎదిగి కుటుంబాలను చక్కదిద్దుకోవాలని అమెరికా పౌరసత్వం కలిగి భారత్లో విద్యాభ్యాసం చేస్తున్న మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గౌరవరం నాగేశ్వర్రెడ్డి, దీపికరెడ్డి దంపతుల కుమార్తె గౌరవరం ఆన్యరెడ్డి కోరారు. మహిళా చైతన్యం, వారి అభ్యున్నతికి పాటుపడాలన్న సంకల్పంతో " ఫైనాన్స్ ఫర్ హర్ " అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటుచేసి తెలంగాణవ్యాప్తంగా మహిళలకు పొదుపు, వడ్డీలేని బ్యాంకుల రుణాల సద్వినీయోగంతో పాటు మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహం అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మాడ్గుల మాజీ జడ్పిటిసి, కాంగ్రెస్ జిల్లా నాయకులు గౌరవరం ప్రభాకర్రెడ్డి నివాసం ఎదుట శనివారం ఫైనాన్స్ ఫర్ హర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయకసంఘాల సభ్యురాండ్లు, మహిళలకు ఆర్థిక వృద్ధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు గౌరవరం ఆన్యరెడ్డి, ఆమె మిత్రులు ఒజాస్ చక్రవధనల, యశిత చెరెడ్డిలు హాజరై మహిళలకు బ్యాంకుల నుండి వడ్డీలేని రుణం పొందడం, పొదుపు, లఘు, కుటీర పారిశ్రామికరంగంలో రాణించేందుకు అవసరమైన వివరాలను క్షుణ్ణంగా వివరించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రణాళికబద్ధంగా ముందుకు సాగి మహిళలు చిన్నతరహా పొదుపుతో పాటు మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినీయోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం మాడ్గుల మాజీ జడ్పిటిసి గౌరవరం ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ అందివచ్చిన అవకాశాలను సద్వినీ యోగం చేసుకొని మహిళలు ఆర్థిక, విద్య, ఉద్యోగ, సామాజికరంగాల్లో మరింత ఎదగాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యుధయానికి పెద్దపీట వేస్తూ ఇందిరా మహిళాశక్తి మిషన్ పాలసీతో 21వేల కోట్ల రూపాయల నిధులు వడ్డీలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం అమలుచేయని విధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తుతో పాటు మహి ళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు.

**IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM IV ADDL DISTRICT JUDGE:: MAHABUBNAGAR**

**O.P No. 158 of 2023**

Between:

Sangham Manemma @ Mallelollu Manemma and others ...Petitioner

And

Gangaraju L V and others ...Respondent.

To,

**NOTICE**

G Srinivas Reddy S/o not known, Aged: Major, divorced husband of deceased, R/o Indirangar, Hyderabad ...Respondent No. 4

Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act, 1988 against you and another and it is posted on 03/06/2025 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 03/06/2025 at 10.30 AM the petition will be decided ex-party.

"By the order of the Court"

**G KARTHIK** B.Tech.,LL.B,
Advocate,
H.No.7-4-5/2, Venkateshwara colony,
Mahabubnagar.

# ఎంజీ విండ్సర్ ప్రోను ఆవిష్కరించిన పీపీఎస్ మోటార్స్

## దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈవీ మోడల్ కారు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జేఎస్డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా సంస్థ తన ఎంజీ విండ్సర్ ప్రో కారును హైదరాబాద్ ఎల్బీనగర్ లో పీపీఎస్ మోటార్స్ ఎంజీ షోరూం లో శనివారం ఆవిష్కరించింది. మరిన్ని సాంకేతిక, భద్రతా ఫీచర్లతో ఈ కారు బిజినెస్ క్లాస్ ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. దాంతోపాటు కొత్త 52.9 కేడబ్ల్యుహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. ఎంజీ విండ్సర్కు ఇప్పటికే కస్టమర్ల నుంచి మంచి స్పందన లభించింది. ప్రో సిరీస్ దీని మార్కెట్ పనితీరును మరింత మెరుగుపరుస్తుంది. రూ. 12.49 లక్షల పై కి.మీ.కి రూ.4.5 ఎక్స్ షోరూం ధరతో పాటు మొదటి 8వేల బుకింగ్లకు రూ. 17,49,800 ధరకు కూడా అందుబాటులో ఉంది. ఈవీలకు శరవేగంగా మారుతున్న తీరును ఎంజీ విండ్సర్ ప్రో మరింత పెంచనుంది. సరికొత్తగా బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్ - బాస్ పద్ధతిని వినియోగదారులకు అందించేందుకు ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, కోటక్ మహీంద్ర ప్రైమ్ సంస్థలతో జేఎస్డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా ఒప్పందం చేసుకుంది.ఇది భారతీయ వాహన కొనుగోలు దారులకు ఈ పద్ధతిని చేరువ చేస్తుంది. ఈ వినూత్నమైన పథకాన్ని 2024 సెప్టెంబరులో తొలిసారి ప్రారంభించారు. ఇప్పుడు బజాజ్ ఫిన్ సర్వ్, హెరాఫియాన్ కార్ప్, ఈకోఫై, విద్యుత్‌టెక్, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్, కోటక్ మహీంద్ర ప్రైమ్ వంటి ఆరు ఆర్థిక సంస్థలు మద్దతు ఇస్తున్నాయి. ఎండీ విండ్సర్ ప్రో మొదటి యజమానికి కంపెనీ జీవితకాల బ్యాటరీ వారంటీ ఇస్తుంది. దాంతో పాటు జేఎస్డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా సంస్థ ఎంజీ విండ్సర్ ప్రో కోసం తన 3-60 హామీతో పాటు బైబ్యాక్ ప్రణాళికను అందించనుంది. ఇది 3 సంవత్సరాల తర్వాత కూడా కారు విలువలో 60%ను కాపాడుకుం టుందనే హామీ ఇస్తుంది.ఈ సందర్భంగా జేఎస్డబ్ల్యు ఎంజీ మోటార్ ఇండియా మేనేజింగ్ భాగస్వామి అనురాగ్ మెహరోత్రా,పీపీఎస్ మోటార్స్ ఎండీ రాజీవ్ సంఘ్వీ మాట్లాడుతూ, "ఎంజీ విండ్సర్ దేశంలో 4వాట్ల



ఈవీల వృద్ధిని వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. తన ఆకర్షణీయమైన విలువ ప్రతిపాదనతో ఖాతాదారుల మనసులు గెలుచుకొంది.విస్తరణ మెట్రో నగరాల నుంచి టైర్2,టైర్3 మార్కెట్లలోకి కూడా వెళ్లింది. సంప్రదాయేతర కారును అందించడం ద్వారా కొత్తతరం కొనుగోలు దారులకు మేం విజయవంతంగా కనెక్ట్ అయ్యాం. సరైన సమయంలో సరైన సాంకేతికతను అందిస్తున్నాము.ఎంజీ విండ్సర్ ప్రో ఆవిష్కరణతో మరిన్ని అవకాశాలు అందించడం, ఈవీలపై నమ్మకాన్ని పంచడం, ఎక్కువ మంది కస్టమర్లను ఆహ్వానించడం ద్వారా ఈ రంగంలో నమ్మకంగా దూసుకెళ్తున్నాం" అని తెలిపారు. ఎంజీ విండ్సర్ ఎంజీ మోటర్ ఇండియాకు విజయాన్ని అందించింది. ఎంజీ విండ్సర్ ప్రొని పరిచయం చేయడం ద్వారా,ఆ విజయంలో ముందుకెళ్తు న్నాము. చాలా విస్తృతమైన బ్యాటరీ శ్రేణిని, అడాస్ వంటి విదేశీ మోడర్న్ సురక్షిత లక్షణాలను, వినియోగదారులకు మెరుగైన సౌకర్యం కల్పించేందుకు రూపొందించిన ఎన్నో అనుభూతు లను అందిస్తోంది.తెలంగాణలో మేం ఇప్పటి వరకు ఎంజీ విండ్సర్ ప్రోకు దాదాపు 225బుకింగ్స్ పొందాము.ఎంజీ విండ్సర్ ప్రోకు తమ అపార స్పందనకు మా ఖాతాదారులకు కృతజ్ఞతలు. తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్'కు మద్దతుగా బీజేపీ శ్రేణులు సంఘీభావ ర్యాలీ




కొండాపూర్,మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్లో విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన యువతేజం మురళి నాయక్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ శనివారం మియాపూర్ డివిజన్ లో ఆపరేషన్ సిందూర్'కు మద్దతుగా సంఘీభావ ర్యాలీ సంఘీభావం తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ లో 9 ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని రవి కుమార్ యాదవ్ ప్రశంసించారు.పాకిస్తాన్ మనదేశంలోని ఎయిర్ పోర్టులను టార్గెట్ చేసుకొని చేసిన దాడులను భారత సైన్యం గట్టిగా తిప్పికొట్టిందని తెలుపుతూ, ఆపరేషన్ సిందూర్ కు, సంఘీభావంగా మియాపూర్ బొల్లారం చౌరస్తా నుండి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా భారత ఆర్మీకి బలం చేకూర్చే విధంగా కులాలకు, మతాలకు ,అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు ఏకమై తమ మద్దతు తెలపాలని తెలిపారు అంతేకాకుండా పోరాటంలో భారత ఆర్మీ గెలవాలని అన్ని డివిజన్ల లో పూజలు ,అర్చనలు, ప్రార్థనలు చేసి భారత ఆర్మీకి ఆ భగవంతుని అండదండలు పుష్కలంగా ఉండే విధంగా మనమంతా మద్దతు ప్రకటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అభిరామ్, ప్రభాకర్, లక్ష్మణ్, గణేష్ సురేష్, శ్రీనివాస్, రాము, విజయేందర్, భాష, నాగులు మొదలగు వారు పాల్గొన్నారు.

# శిల్పా వ్యాలీ, మాధవ హిల్స్ 2 కాలనీవాసులకు అండగా ఉంటా



## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోని మాధవ హిల్స్ 2, శిల్పా వ్యాలీ ఇటీవల జరిగిన ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ వారు నల్లగండ్లలోని వర్టెక్స్ కింగ్స్టన్ పార్క్ కార్పొరేటర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ నూతనంగా అధ్యక్షులుగా లుగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ వాసుల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదారీగా పని చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ వారి విజ్ఞప్తి మేరకు సీసీ రోడ్డు, ఐమాస్ లైట్స్ తదితర డిమాండ్ లను సానుకూలంగా స్పందిస్తూ సాయిశక్తుల కృషి చేస్తానని అన్నారు. పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగాల అధికారులను ఫోన్ లో ఆదేశించారు. అనంతరం మాధవ హిల్స్, శిల్పా వ్యాలీ అభివృద్ధిలో భాగంగా మౌలిక సదుపాయాల కొరకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపి నగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, మాధవ హిల్స్-2 ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ గోపిచంద్, జాయింట్ సెక్రటరీ విజయ్ కుమార్, మెంబర్స్ సంతోష్, రామచంద్రారెడ్డి, వెంకట్, శిల్పా వ్యాలీ జనరల్ సెక్రటరీ భవాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శివాపొడిశెట్టి, జాయింట్ సెక్రటరీ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు

### భారత సైన్యానికి తగిన శక్తి నివ్వాలి



ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో విజయం సాధించాలి : లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కఆలనీ శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్రెడ్డితో కలిసి బిఎన్రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారత దేశ సైనికులకు శక్తినివ్వాలని, భారత ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో విజయం సాధించాలని వారికి ఎలాంటి అడ్డంకులు రావద్దని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పద్మారెడ్డి, దామోదర్రెడి పురుషోత్తమ్రెడ్డి, ప్రదీప్రెడ్డి, శంకరయ్యగౌడ్, శ్రీధర్రెడ్డి, లక్ష్మారెడ్డి, బిక్షపతి, కసిరెడ్డి, రాజుగౌడ్, శ్రీనివాస్రెడ్డి, మూర్తి. బాకారం నర్సింహ్మారెడ్డి, నందకిషోర్, మహిపాల్రెడ్డి, బద్రారెడ్డి, సురేష్కుమార్, దేవిక, మాధవి, విజయ, వైజయంతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్కు నివాళి




హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత్- పాక్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన మురళి నాయక్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నివాళులు అర్పించారు. అబ్దుల్లాపూర్మెట్ ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి మురళి నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. జవాన్లను భారతీయ యువత స్ఫూర్తిగా తీసుకొని సమాజం కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హరీష్, సూర్య, శివలింగం, చందు తదితరులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్కు డాక్టర్లకు మధ్య సమన్వయ లోపంతో నలుగుతున్న రోగులు

- హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ ఒక్కరూ సమయపాలన పాటించడం లేదు
- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి
- హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కార్పొరేటర్







హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లకు మధ్య సమన్వయ లోపం ఉండడంతో రోగులు నలిగిపోతున్నారని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఆయన హయత్ నగర్ ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సూపరింటెండెంట్ గదికి తాళం వేసి ఉండడంతో కార్పొరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్కడ ఉన్న వారిని అడుగగా ఉదయం వచ్చి పంచుకొట్టు వెళ్లాడని చెప్పడంతో ఇలా అధికార దుర్వినియోగం చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రజలకు సరైన వైద్యం అందించకుండా లక్షల రూపాయలు జీతాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. సూపరింటెండెంట్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఆస్పత్రిలోనూ అవుట్సోర్సింగ్ మరియు శానిటేషన్ సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ విధులకు సరిగా హాజరు కాకపోవడం పై ఆయన ఆరా తీశారు. 31 ల సౌకర్యం ఉండడంతో చుట్టుపక్కల గ్రామాలు, కాలనీలో ప్రజలు పెద్ద ఎత్తున మీ ఆసుపత్రికి వస్తున్నారని కానీ ఉండాల్సిన 20 మంది డాక్టర్లు లేకపోగా ప్రస్తుతం ఐదు మంది డాక్టర్లు ఉండడం ఏమి కానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ కు డాక్టర్లకు సమన్వయ లోపం కనబడుతుందని వెంటనే తమ తీరు మార్చుకోకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో ప్రస్తుతం ఉన్న డాక్టర్లు దుర్గ (ఫిజిషియన్), డాక్టర్ పురుషోత్తం (పీడియాటిషన్), నర్సింగ్ సిస్టర్ రిచల్, శానిటేషన్ సూపర్వైజర్ సందీప్, ఇతర డాక్టర్లు, ఫార్మసిస్టులు, సిబ్బంది, బీజేపీ నాయకులు ప్రమోద్ రెడ్డి, మోహన్ రెడ్డి, కడారి యాదగిరి యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటరమణా గౌడ్, జయతేజ, సంపత్ గౌడ్, యాదగిరి గౌడ్, శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వేణుగోపాల చారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన దళితసంఘం అధ్యక్షుడు ముప్పిడి నవీన్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వేణుగోపాల చారి జన్మదిన వేడుక కంటోన్మెంట్ తాడ్‌బండ్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగింది. దళిత చైతన్య సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ వారి బృందంతో కలిసి వేణుగోపాల చారిని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిల్లీవిల్ల వెంకటేష్, బట్టు నవీన్ కుమార్‌లు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలుద్దాం.. ఐకమత్యాన్ని చాటుదాం..

**-ఉగ్రవాదంపై పోరాటం చేద్దాం -మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లారెడ్డి**







కొంపల్లి, మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని "మల్లారెడ్డి హెల్త్ సిటీ" అధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ కు సంఘీభావంగా జాతీయ సమగ్రతను చాటుతూ శనివారం నిర్వహించిన కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, బీఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా జమ్మూ కాశ్మీర్ లో వీరమరణం పొందిన తెలుగు జవాన్ మురళీ నాయక్ కు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అమాయకులను చంపడం అనేది ఉగ్రవాద, ఉన్మాదానికి నిదర్శనమని, బిన్ లాడెన్ వంటి ఉగ్రవాదులను పెంచి పోషించి ప్రపంచ మానవాళికే పాకిస్తాన్ దేశం ప్రమాదకరంగా మారిందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచదేశాలు ఏకమై పోరాటం చేయాలన్నారు. ఇప్పటికే నాలుగు సార్లు పాకిస్థాన్ భారత్ తో యుద్ధానికి కాలు దువ్విందని, కానీ భారత సైన్యం దాటికి నిలవలేకపోయిందన్నారు. అయినా పాకిస్తాన్‌కు బుద్ధి రాలేదని, ప్రజాస్వామ్యంలో పాకిస్తాన్ కి విలువలేదని, ఆ దేశ ప్రజలే పాకిస్తాన్ ఆర్మీ, ఉగ్రవాదాన్ని తన్నే దుస్థితికి పాకిస్తాన్ దిగజారిందన్నారు. భారత సైన్యం అద్భుత ధైర్యసాహసాలతో పాకిస్తాన్ వణికిపోతుందని, ఈ యుద్ధంలో భారత సైన్యానికి వెన్నుదన్నుగా నిలవాల్సిన బాధ్యత ప్రతీ భారతీయుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు, మల్లారెడ్డి హెల్త్ సిటీ యాజమాన్యం ప్రీతిరెడ్డి, ప్రొఫెసర్లు, డాక్టర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆలోచనా విధానం మారాలి...

**అందాల పోటీలను తక్షణమే ఆపాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజల భయాందోళనలు నివృత్తి చేయాల్సిన సీఎం రేవంత్ అందాల పోటీల బిజీలో ఉన్నారని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు దృష్ట్యా హైదరాబాదులో జరుగుతున్న అందాల పోటీలు విషయంలో ప్రభుత్వం పునరా ఆలోచించుకోవాలని అన్నారు. దేశ ప్రజలందరూ కూడా ఇప్పుడు ఒక రకమైన యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో ఉండడం కారణంగా పరిస్థితులు సమీక్షించుకుని అందాల పోటీలు నిర్వహించడం పై ప్రభుత్వం నిర్ణయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు... ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరం కూడా దేశానికి అండగా నిలబడాలని ఆయన అన్నారు..సైనికులకు, వారి కుటుంబాలకు మేమున్నామన్న ధైర్యాన్ని కల్పించే సంకల్పం వారి ముందు ఉంచేలా చూడాలన్నారు... ఈ విధంగా ప్రభుత్వ కార్యక్రమాలు ఉండాలి కానీ ...ఇటువంటి అందాల పోటీలు నిర్వహించడం కార్యక్రమాలపై ఎక్కువ శ్రద్ధ చూపకుండా పరిస్థితులు అన్వేషించుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వానికి సూచించారు.

# దోమలు బెడద లేకుండా చర్యలు తీసుకో వాలి

**కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: దోమలు బెడద లేకుండా చర్యలు తీసుకోవాలని మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అధికారులకు సూచించారు. శనివారం ఆమె, ఎంటమా లజీ డిపార్ట్మెంట్ అధికారులు, సిబ్బందితో సమా వేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె, వారితో కలిసి దోమలు గుడ్లు పెట్టకుండా ఆయిల్ బాల్స్ ప్రయోగిం చడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...రాబోయే వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమలు వృద్ధి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. క్రమం తప్పకుండా ఫాగింగ్ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వనజ, మల్కాజిగిరి సర్కిల్ ఫాగింగ్ ఇన్చార్జ్ నజీర్, షౌకత్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేవరుప్పుల బాలకృష్ణకు ఘనంగా జన్మదిన వేడుకలు

**సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్**





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో దేవరుప్పుల బాలకృష్ణ పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం బాలకృష్ణ తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. పుట్టినరోజుకు హాజరై తనకు శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరుప్పుల ఆంజనేయులు, పద్మ పాండురంగం ,దేవరుప్పుల విజయ్ కుమార్, గడ్డమీద సత్యనారాయణ, దేవ రుప్పుల కుమార్ , పయ్యావుల సత్తయ్య, పూజారి సోమయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, తండు అంజయ్య గౌడ్, ఎరుకల అంజయ్య గౌడ్, దొడ్డ వెంకటేశ్వర్లు, హం శారామ్ , ఉప్పు శేఖర్, ఆర్టీసీ రాములు ,గంగాధర్ , దయాకర్, పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ పై నర్సుల ప్రభావం అపారం

**-ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం**

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :ఆపదలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడటమే కాకుండా వారి ఆరోగ్య సంరక్షణను నిర్వహిస్తున్నటువంటి నర్సులు వైద్య వ్యవస్థ పై అపార ప్రభావాన్ని చూపుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. శనివారం కోఠి, డి.హెచ్.ఏం.ఎస్ ఆడిటోరియం లో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అద్దంకి దయాకర్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, డైరెక్టర్, డిఏంఈ డా ఏ. నరేంద్ర కుమార్, ఐ.ఎన్.టి.యు.సి జాతీయ నాయకులూ ఎండి. ఇబ్రహీం, అసిస్టెంట్ డైరెక్టర్ డిఏంఈ నర్సింగ్ విజయనిర్మల, ఐ.ఎన్.టి.యు.సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. నాగన్న గౌడ్, శిక్షణ నర్సుల సంఘం అధ్యక్షులు ఏం. రాజేశ్వరి లు ఆత్మీయ అథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆధునిక నర్సింగ్ మార్గదర్శకురాలు ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వత్తులు వెలిగించి అద్దంకి దయాకర్ తదితరులు నివాళు లు అర్పించారు. అనంతరం జ్యోతి వెలిగించి అంతర్జాతీయ నర్సుల దినోత్సవాలని ప్రారంభించారు. ఈ సందర్బంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ సమాజంలో విద్య, ఆరోగ్యం ముఖ్యమైనవని, ఉచిత విద్య, ఆరోగ్యం కల్పించడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మొదటి లక్ష్యంగా పెట్టుకున్నాడని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 100 పడకల సూపర్ స్పెషలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అడు గులు వేస్తుందని, ఇందుకోసం బడ్జెట్ కూడా పెంచిందని తెలిపారు. ప్రొఫె షనల్ నర్సింగ్‌కు ఫ్లోరెన్స్ నైటింగేల్ పునాది వేశారని, క్రిమియన్ యుద్ధంలో గాయపడిన సైనికులను చూసుకోవడం ఆమె చేసిన అద్భుతమైన కృషి అని అన్నారు. ఆమె స్ఫూర్తితో నర్సులు నిబద్దత, అంకితభావం, కరుణ తో రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణ లభించేలా చూడాలన్నారు. నర్సులు సమాజంలో ఒక ముఖ్యమైన భాగం అని, ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, రోగులకు హాని జరగకుండా లేదా అనారోగ్యానికి గురి కాకుండా ఎలా ఉండాలో అవగాహన కల్పించడానికి వారు అవసరం అన్నారు. ఈ సందర్భంగా నర్సులు సమాజంలో అగ్రగామిగా ఉన్నవారిలో ఒకరని గుర్తు చేసారు. పాకిస్థాన్ తో మన దేశం యుద్ధం ప్రారంభించిందని, సైనికులు గాయపడితే మన రాష్ట్రానికి చెందిన నర్సులు కూడా సేవలు చేయ డానికి సిద్ధంగా ఉండాలని అద్దంకి దయాకర్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్య క్రమంలో తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవి కిరణ్ పవ్వడి, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎన్. విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి వై. శివసాయి కృష్ణ, సంయుక్త ప్రధాన కార్యదర్శి ఏ. లక్ష్మి దేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పి. కవిత ఎస్. సంజీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భారత పాఠశాల వెబ్ సైట్ ప్రారంభం : యూనిటీ ఫౌండేషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: జాతీయ స్థాయిలో మహిళా సాధికారత, రోడ్డు భద్రత, సైబర్ సెక్యూరిటీ వంటి ప్రధాన అంశాలపై జాతీయ స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం నేడు యూనిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారత పాఠశాల వెబ్ సైట్ ప్రారంభించడంతో పాటు త్వరలో దేశ వ్యాప్తంగా పలు నగరాలలో యూనిటీ డ్రైవ్ ను చేపడుతున్నట్లు యూనిటీ కో ఫౌండర్ శ్రీ వంశీ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా వ్యవహరించేలా నైపుణ్య శిక్షణ, జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణపై అవగాహన, డిజిటల్ మాయాజాలాల మోసాల నుండి యువత రక్షణ కొరకు ఈ యూనిటీ డ్రైవ్ ఉపకరిస్తుందని, ఈ డ్రైవ్ హైదరాబాద్ స్మృతి వ్యాలీ నుండి ప్రారంభమై దేశ వ్యాప్తంగా పలు నగరాలు, గ్రామాల్లో అవగాహన కల్పిస్తుంది అన్నారు. భారత పాఠశాల అనే వెబ్ బేస్డ్ లెర్నింగ్ ప్లాట్ ఫార్మ్ ద్వారా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్,ఫౌండర్ వంశీ, నిఖిల్,లక్ష్మి ప్రసాద్, వినీత్ సింగ్ పాల్గొన్నారు.

సీసీఐ కంపెనీలో నైట్ డ్యూటీలో చనిపోయిన హుసేన్ అలీ కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం చెల్లించా

# కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్

## ♦యాజమాన్యం పోలీసులతో కుమ్మక్కై ఎలాంటి పంచనామా చేయకుండా దౌర్జన్యంగా కార్మికులను బెదిరించి డెడ్ బాడీని తాండూర్ ప్రభుత్వ హాస్పిటల్ మార్చూరులో వేశారు

## ఇలాంటి అరాచకాలని తీవ్రంగా ఖండిస్తున్నాం సిఐటియు నాయకులు శ్రీనివాస్

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 10 :**

సిఐటియు సీసీఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ సిసిఐ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరణప్ప మాట్లాడుతూలి చనిపోయిన కార్మికుని కుటుంబానికి సీసీఐ యాజమాన్యం 25 లక్షలు చెల్లించాలని వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నైట్ డ్యూటీ చేయడానికి ఒప్పంద కార్మికుడు కా హుస్సేన్ హలీ పంప్ హౌస్ లో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది చూసిన తోటి కార్మికులు యాజమాన్యానికి కార్మికులకు తెలియజేయగా యాజమాన్యం లి శనివారం ఉదయం 4 గంటలకు శవాన్ని పంచనామా లేకుండా పోలీసులు యాజమాన్యం కుమ్మక్కై కార్మికులను బెదిరిస్తే డెడ్ బాడీని ఆంబులెన్స్ లో వేసి తాండూర్ జిల్లా ప్రభుత్వ దవఖానకు పంపించడం జరిగింది యాజమాన్యం చేసే అరాచకాలని తీవ్రంగా ఖండించారు. ఉదయం సమాచారం తెలుసుకున్న కార్మికులు రాజకీయ నాయకులు కార్మిక సంఘ నాయకులు చేరుకొని కార్మికుల కుటుంబ సభ్యులు గేటు దగ్గర చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు, పోలీస్ శాఖ, యాజమాన్యానికి కార్మికులకు నాయకులకు వివిధ దఫాలుగా చర్చ జరిపించినారు. చనిపోయిన కార్మికుల కుటుంబాలు బతకాలంటే 25 లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ చిన్న పిల్లలు తండ్రిని పోగొట్టుకున్న పిల్లలకు భర్తని పోగొట్టుకున్న భార్యకు న్యాయం చేయాలనీ కార్మికులు అందరూ ఆందోళన చేశారు . ఈ కార్యక్రమంలో సీ . సీ.ఐ.కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరనప్ప టి.ఆర్.ఎస్. నాయకులు మాజీగ ఉపసర్పంచ్ హేమంత్ కుమార్. కాంగ్రెస్ నాయకులు,మాజీ ఎం.పీ.టీ.సీ. రాజకుమార్. కార్మికులు నాయకులు మధ్యనే చర్చ జరుగుతున్నది. సీసీఐ యాజమాన్యం కంపెనీలో కార్మికులు చనిపోతే కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించకుండా వారి కుటుంబ సభ్యులకు రావాల్సిన సౌకర్యాలు కల్పించకుండా కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందని సీసీఐ యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



# విద్యుత్ షాక్ సర్క్యూట్ తో చెరుకు పంట దగ్ధం

**కాలిపోయిన మోటార్, కేబుల్, సర్వీస్ ఫైర్ రూ.2 లక్షలకు పైగ నష్టం**
**-వేలాడుతున్న కరెంటు వైర్లు కొంప ముంచాయంటున్న రైతు జితేందర్ రెడ్డి**

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 10):**

పంట పొలాల్లో వేలాడుతున్న లూజ్) విద్యుత్ వైర్లు ఓ రైతు కొంప ముంచాయి. పలు మార్లు లూజ్ వైర్లను బాగుచేయాలని పిర్యాదు చేసిన విద్యుత్ అధికారులు పట్టించుకోలేదు. దీంతో ఓ రైతు విద్యుత్ షాక్ సర్క్యూట్లో చెరుకు పంట సుమారు రూ.2 లక్షలకు పైగ నష్టం పోయిన సంఘటన పెద్దేముల్ మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు జితేందర్రెడ్డి (దోర) సుమారు మూడున్నర ఎకరాల పంట పోలంలో చెరుకు పంటను సాగు చేశాడు. శనివారం మధ్యాహ్నం సుమారు 12 నుండి ఓంటి గంట మధ్య సమయంలో వ్యవసాయ పంట పొలంలో వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లు ఒక దానికి ఒకటి తగిలి మంటలు రేగి పంట పోలంలో పడటంతో చెరుకు పంట పూర్తిక కలి పోయింది. ఈ విషయాన్ని గమ నించిన తోటి రైతులు సంబంధిత రైతుకు ఫిర్యాదు చేయడంతో వారు వచ్చి మంటలను చల్లార్చిన లాభం లేకుండా పోయింది. దీంతో సుమారు రూ.2 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు జితేందర్రెడ్డి తెలియచేశారు. పంబలు ఎదిగే సమయంలో పంట షాక్ సర్క్యూట్లో పాడు కావడంతో ఎంతో భాదగా ఉందని రైతు వాపోతున్నాడు. పంట పొలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడుతున్నాయని మండల విద్యుత్ అధికారులకు పలు మార్లు విన్నవించిన కనీసం పట్టించుకోక పోవడం సిగ్గు చేటని పలువురు రైతులు అంటున్నారు. పంట నష్టంపై విద్యుత్ అధికారులు బాధ్యత వహించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో సంబంధిత విద్యుత్ అధికారులు రైతుల పోలాల్లో విద్యుత్ వైర్లు వ్రేలాడుతున్నాయని, పంట పొలాల వద్ద ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయాయని పిర్యాదులు చేస్తే వెంటనే స్పందించేదని, ప్రస్తుతం పిర్యాదులతో పాటు సమస్యలపై మేరా యించిన కనీసం కనుకరించే వారు లేరని రైతులు అంటున్నారు. ఇప్పటి కైన ఉన్నత తాధికారులు స్పందించి రైతులు పంట పొలాల్లో వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని, విద్యుత్ షాక్ సర్క్యూట్లో చెరుకు పంట కాలిపోయిన రైతుకు న్యాయం చేయాలని. కోరుతున్నాడు. మూడున్నర ఎకరాల చెరుకు పంటతో పాటు విద్యుత్ మోటార్, కేబుల్ వైర్, సర్వీస్ వైరు పూర్తి గ కాలిపోయిందని రైతు జితేందర్రెడ్డి తెలియచేశాడు.



## సి సిఐ కర్మాగారంలో ఓ కాంటాక్ట్ కార్మికుడు

# అనుమానాస్పద స్థితిలో మృతి

## ◆ అన్న ఫిర్యాదు కేసు నమోదు ఎస్ఐ విట్టల్ రెడ్డి వెల్లడి

**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 10 :-**

కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సి సి ఐ కర్మాగారంలో ఓ కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాలు కరణ్ కోట్ గ్రామానికి చెందిన ఖాసీం అలీ, హుస్సేన్ అలీ(39) గత 15 సంవత్సరాల నుండి అన్నదమ్ములు సీసీఐ ఫ్యాక్టరీలో కాంట్రాక్ట్ పద్దతిన కార్మికులుగా పనిచేస్తున్నారు. ఖాసీం అలీ పేయింటర్ గా పనిచేస్తుండగా.. హుస్సేన్ అలీ ఫ్యాక్టరీలోని పంపుహౌస్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి 10గంటల ప్రాంతంలో ఇద్దరు అన్నదమ్ములు ఫ్యాక్టరీలో నైట్ డ్యూటీకి హాజరయ్యారు. అర్ధ రాత్రిలో రెండు గంటల సమయంలో ఖాసీం అలీ తోటి కార్మికుడు హన్మంతుతో కలిసి తమ్ముడు పనిచేస్తున్న పంపుహౌస్ వద్దకు వెళ్లి చూడగా హుస్సేన్ అలీ స్పృహ కోల్పోయి కనిపించాడు. దగ్గరకు వెళ్లి లేపినా లేవలేదు. దీంతో వెంటనే చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు హుస్సేన్ అలీ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.



కుటుంబ సభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు కేసు నమోదు చేసుకొని విచారణ చేపడతామని పేర్కొన్నారు

**కార్మిక సంఘాల నాయకులు కంపెనీ ముందు ఆందోళన**

విషయం తెలుసుకున్న కార్మిక సంఘాలు కుటుంబీకులు సంఘీభావంగా కర్మాగారం ముందు ఆందోళన దీంతో కుటుంబీకులు, కార్మిక సంఘం నాయకులు కర్మాగారం వద్ద కాసేపు ఆందోళనకు దిగారు. ఆరోగ్యంగా ఉండే హుస్సేన్ అలీ మరణించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం చేశారు. గుండె పోటుతో గాని, ఇతర కారణాల వల్ల మృతి చెంది ఉండవచ్చని, దీనిపై విచారణ చేపట్టాలని (హుసేన్ అలీ మృతుడు) అన్న ఖాసీం అలీ డిమాండ్ చేశారు దీనితో పోలీసులు రంగ ప్రవేశం చేసి కంపెనీ ముందు ఇలాంటి ఆవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా



# భారత సైనికులకు ఘట్‌కేసర్ లో సంఘీభావ ర్యాలీ

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 10):**




ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా చేపట్టిన సందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపాలిటీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఘట్‌కేసర్ కేంద్రంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద పహల్గాం మృతులకు, వీరమరణం పొందిన సిఆర్పిఎఫ్ జవాన్ తిక్క సందీప్ చిత్రపటానికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. మాజీ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, నాయకులు మారం లక్ష్మారెడ్డి, బండారి అంజనేయులు గౌడ్, బచ్చు నాగేష్, కమలాకర్, కృపానిది, సిరాజ్, పల్లె విజయ్ గౌడ్,కాలేరు రామోజీ, గుండ్ల బాలరాజు, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బొక్క ప్రభాకర్ రెడ్డి, రేసు లక్ష్మారెడ్డి, కొంతం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఇచ్చిన రెండో జీవితం..

- ఏఐఎన్‌యూలో విభిన్నంగా మాతృదినోత్సవం..
- కిడ్నీలు దానం చేసిన తల్లులకు ఘనంగా సత్కారం







హైదరాబాద్,మేజర్ న్యూస్: అమ్మ అంటేనే త్యాగానికి, అంతులేని ప్రేమకు మరోపేరు. అలా త్యాగం చేసి.. తమ కిడ్నీలను తమ పిల్లలకు దానం చేసిన కొంతమంది తల్లులను ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)లో మాతృదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. అమ్మ ఇచ్చిన రెండో జీవితం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒకసారి కాకుండా,రెండోసారి పిల్లలకు జన్మనిచ్చిన తల్లులను గౌరవించారు.మాతృదినోత్సవాన్ని ఏఐఎన్‌యూ ఈ సంవత్సరం మరింత పవిత్రంగా చేసింది. తమ పిల్లల జీవితాలు కాపాడేందుకు తమకిడ్నీలు దానం చేసిన తల్లుల గాథలను ఆస్పత్రి ద్వారా అందరికీ పంచింది.ఈ కార్యక్రమం లో వైద్యులు, రోగులు, వారి కుటుంబసభ్యులు అందరూ కలిసి పాల్గొన్నారు. కిడ్నీ మార్పిడి తర్వాత పూర్తిగా కోలుకున్న గ్రహీతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ, “అవయవదానం అనేది ఒక వ్యక్తి వేరేవారికి చేయగలిగిన అతి గొప్పదానం. అది నిస్వార్థగుణానికి తార్కాణం. ఈ తల్లులు కేవలం పిల్లలను కని, పెంచడమే కాదు..వాళ్లకు రెండోసారి జీవితం ఇచ్చారు.ఈ అద్భుతమైన త్యాగ మూర్తులను మనం సన్మానించుకుంటున్నాం. ఇలాంటి అవయవదానాల్లో, తల్లి నుంచి వచ్చినప్పుడు కిడ్నీలు ఎక్కువకాలం పనిచేస్తాయి. బాగా సన్నిహితుల నుంచి రావడంతో శరీరం వాటిని తిరస్కరించే అవకాశాలు తక్కువ. రోగులు త్వరగా కోలుకుని, తమ పనులు చేసుకోగలరని చెప్పారు. డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,మాతృదినోత్సవం రోజున ప్రపంచ వ్యాప్తంగా తల్లులను గౌరవించుకుంటారు. సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.ఎస్. వలీ మాట్లాడుతూ, తమపిల్లల పట్ల అపార ప్రేమాభిమానాలు చూపించడంతో పాటు, వారికి.. వారి కుటుంబాలకు బంగారు భవిష్యత్తును వీరు అందించారు. వారి త్యాగం తల్లీబిడ్డల మధ్య ఉండే అపురూపమైన బంధానికి, ప్రేమకు ఉండే శక్తికి ఒక నిదర్శనం. వారి అసాధారణ బలం, నిబద్ధతను ఎంతగానో కొనియాడుతున్నాం” అని తెలిపారు. పిల్లలకు కిడ్నీలు దానం చేయడంలో తల్లులే ముందు ఉంటున్నారు.పిల్లల కిడ్నీమార్పిడి కేసులలోనూ ఇదే ఎక్కువగా కనిపిస్తోంది. పిల్లలకు, తల్లులకు రోగనిరోధకశక్తి పరంగా ఉండే సానుకూలత, సంరక్షణ బాధ్యతలు, పిల్లల కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడే భావోద్వేగం.. వీటన్నింటి వల్ల తల్లులు ఇవ్వడమే మంచిది. ఏఐఎన్‌యూలో జరిగే కిడ్నీ మార్పిడుల్లో మూడోవంతు దాతలు తల్లులే అవుతున్నారు. ఈ సంబరాల్లో ఏఐఎన్‌యూ వైద్య నిపుణులు – సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (బంజారాహిల్స్) డాక్టర్ శ్రీకాంత్ గుండ్లపల్లి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (బంజారాహిల్స్) డాక్టర్ సుజీత్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (హైటెక్ సిటీ) డాక్టర్ క్రాంతికుమార్, కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ (దిల్‌సుఖ్‌నగర్) డాక్టర్ అనూష గుడిపాటి పాల్గొన్నారు.

## తారకరామారావు నగర్‌లో కాంగ్రెస్ నాయకుల పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శనివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలో తారక రామారావు నగర్ లో పర్యటించి, సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకు లు పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్ల శ్రీని వాస్, గుండా నిరంజన్, పిట్ల నాగరాజు, వినాయక్ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ యూసు ఫ్, పంజా శ్రీని వాస్ యాదవ్, ఆగమయ్య ,అర్వరాజు, ఆశ, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ వంశీ నేత ,చైనా రాణి, ప్రతాప్, నరసింహగౌడ్, బషీర్, హనుమంతు, వెంక టేష్ గౌడ్, సతీష్, సిహెచ్ యాదగిరి, నయీ మ్, చంద్రకాంత్, రమణమూర్తి, సిహెచ్ యాదగిరి, ఎండి అంకుష్, మధు, మహమ్మద్ అక్బర్, లక్ష్మి, శ్రీనివాస్ గౌడ్, కుమార్ పాల్గొన్నారు.

## పివి రావుకు మాల మహానాడు ఘన నివాళి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాల మహానాడు వ్యవస్థాపకులు పివి రావు 73వ జయంతి వేడుకలను హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనం లో ఘనంగా నిర్వహించారు. శనివారం మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సేవలను గుర్తు చేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా అమలాపురంలో పుట్టిన, నాటి సమైక్యాంధ్రప్రదేశ్ లో బలహీన వర్గాల కోసం గొంతై నిలిచాడని అన్నారు. గ్రూప్ వన్ ఆఫీసర్ అయిన మాల మహానాడు నేతగా తన వానిని వినిపించాడని చెప్పారు. బడుగులు ప్రత్యేక శక్తిగా ఎదగాలని ఆకాంక్షించాడన్నారు. నైతిక విలువలతో కూడిన పోరాటాలు సాగాలని కోరాడన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ఆయన ఆధ్వ ర్యంలో మాల మహానాడు పనిచేస్తుందని తెలిపారు. పివి రావు చనిపోలేదని మనందరిలో బ్రతికే ఉన్నాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు పండ్లను పంపిణీ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ నూతన అధ్యక్షుడిగా గిరిజా శంకరన్ ను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు ప్రకటించారు. ఈ కార్య క్రమంలో అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ రావు ,రాష్ట్ర అధ్యక్షుడు తాలూకా రాజేష్, తలారి సురేష్ ,వీరన్న , శ్రీనివాస్, రవి పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది..

## ఆంధ్రప్రదేశ్ సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంట్లో పోలీసులు చేయడం ఖండించిన కూకట్ పల్లి జర్నలిస్టులు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ పోలీసులు ఎలాంటి నోటీసులు లేకుండా “సాక్షి” దినపత్రిక ఎడిటర్ ఆర్. ధనుంజయ్ రెడ్డి ఇంటికి వెళ్లి సోదాలు చేయడాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంఘం నాయకులు ఖండించారు. కెపిహెచ్బి కాలనీలోని మహాత్మ గాంధీ విగ్రహం వద్ద శనివారం జర్నలిస్ట్ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, అందుకు సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై అక్రమ సోధాలు చేయడమే అని అన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించకుండా ప్రభుత్వాలే బాధ్యతగా ఉండాలని, కక్షపూరితంగా దాడి చేయడం సరికాదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం తీరుకు ప్రజలను, జర్నలిస్ట్ లను చైతన్యపరిచి మరో ఉద్యమం చేసి జర్నలిస్టుల సంఘాల హక్కులను కాపాడుకుంటామని ఐ జేయు నాయకుడు, ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్యా వెంకట్ అన్నారు.

ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా..? ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతును నొక్కి పెట్టేస్తారా అని సాక్షి దినపత్రిక కూకట్ పల్లి జోన్ ఇంచార్జ్ పరమేశ్ అన్నారు. ఇసుక, లిక్కర్, మైనింగ్, స్కాం లు, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం ఇలా ప్రభుత్వ వరుస వైఫల్యాలను ఎండగడుతున్న సాక్షి గొంతు నొక్కాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు ఇంట్లోకి చొరబడి సోదాలు చేయడం, భయపెట్టడం సాక్షి గొంతు నొక్కే ప్రయత్నం అని అన్నారు. రాజకీయ కక్ష



సాధింపు లో జర్నలిస్టుల ఇంటిపై దాడిని ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు అందరికీ ఉందని దానిని నొక్కిపెట్టకూడదని విద్యార్థి సంఘాల నాయకులు అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా జర్నలిస్టుల ఇంటిపై పోలీసులు వెళ్లడం ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని, లేదంటే విద్యార్థి సంఘాలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు నాయకులు ఆర్ కె. దయ సాగర్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాణిక్ రెడ్డి, రాహుల్, నాగరాజు, ప్రవీణ్, జై కుమార్ , సాగర్ రెడ్డి, రాము, నవీన్, రమేష్, రాకేష్, కుల్ల రాజు, నరసింహ రావు, వెంకటేష్, రామారావు, హరి కృష్ణ, మారుతి సాగర్, పలు పార్టీ ల నాయకులు ఐస్ క్రీమ్ వెంకట్ రెడ్డి, శివా రెడ్డి, జొన్నల శ్రీనివాస్ రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, విద్యార్థి సంఘాల నాయకులు దిలీఫ్, అశోక్ గౌడ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## దేశ భద్రతకు సైనిక సహాయ నిధికి

## 10 లక్షలు ప్రకటించిన ఎమ్మెల్యే కుమార్తె - కుమారుడు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పాకిస్థాన్ పై భారత్ చేస్తున్న ధర్మ యుద్ధానికి మద్దతు తెలుపుతూ సైనికులకు అండగా ఉండేందుకు తమ వంతు సహాయంగా 10 లక్షలు రూపాయలను సైనిక సంక్షేమానికి అందిస్తున్నట్లు కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమార్తె మాధవరం శ్రీలత, కుమారుడు మాధవరం సందీప్ రావులు ప్రకటించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కుటుంబాలను, బంధాలను బంధుత్వాలను త్యాగం చేసి మనల్ని రక్షిస్తున్న సైనికులకు మనం ఎంత ఇచ్చినా రుణం తీర్చుకోలేమని అన్నారు.. ఈ సమయంలో దేశ ప్రతి పౌరుడు కూడా సైనికులకు ..దేశానికి అండగా నిలవాల్సిన సమయం అని.. అందుకే తమ వంతుగా సైనిక సంక్షేమ నిధికి, ప్రధాన మంత్రి సహాయ నిధికి 10 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు... ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని ఉగ్రవాద రూపు రేఖలు సమసిపోయి.. దేశం సుభిక్షంగా శాంతిగా ఉండాలని కోరుకుంటున్నామని వారు అన్నారు.


# మున్నూరుకాపులే అత్యధికంగా నష్టపోయిన బీసీ కులం : డాక్టర్ కొండా దేవయ్య పటేల్



సోమాజిగూడ/మేజర్ న్యూస్: రాష్ట్రంలో బీసీ కులాల్లో అత్యధికంగా నష్టపోయిన కులం మున్నూరుకాపులేనని తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ వ్యాఖ్యానించారు. ‘ఒకే కులం – ఒకే సంఘం’ నినాదంతో శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు.

రాష్ట్ర జనాభాలో 40 లక్షల మందికి పైగా ఉన్న మున్నూరుకాపులను కుల గణనలో ఐదో స్థానానికి పడవేసిన తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. 1931లో జరిగిన కుల గణనలో మున్నూరుకాపులే అధికంగా ఉన్నారని, తాజా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుల గణనలో వారి శాతం కేవలం మూడు శాతంగా చూపించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.ప్రస్తుతం బీసీ కులాలకు బడ్జెట్‌లో కోట్లాది రూపాయలు కేటాయించినా మున్నూరుకాపులకు మాత్రం ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని ధ్వజమెత్తారు. మున్నూరుకాపు కార్పొరేషన్‌కు తగిన నిధులు కేటాయించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హాస్టల్ భవనాలు, వాటి కోసం భూముల కేటాయింపుపైనా ప్రభుత్వాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు.“మూడేళ్లుగా మా పదవీకాలంలో మున్నూరుకాపుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశాం. కార్పొరేషన్, ప్రత్యేక నిధుల కోసం గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వాన్ని కూడా నిరంతరం కోరుతూ వచ్చాం,” అని తెలిపారు. త్వరలో నూతన రాష్ట్ర కమిటీకి ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించిన దేవయ్య పటేల్, “తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలన్న అభిప్రాయానికి తాను వ్యతిరేకం. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఓట్ల ద్వారా పారదర్శక ఎన్నికలు నిర్వహిస్తాం,” అన్నారు.ఈ సందర్భంగా అమెరికాలో గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 30, 31 తేదీల్లో జరగనున్న మహాసభ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు.సమావేశం అనంతరం పహెల్ గావ్ ఉగ్ర దాడి లో అమరులైన వారికీ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు ఆర్వీ మహేందర్ కుమార్, గ్లోబల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు రజినీకాంత్, రాష్ట్ర కమిటీ సభ్యులు బొరిగం రాజారాం, ఆది కోటేశ్వర్ రావు, బట్టి ఉదయ్, యాదగిరి, వల్లాల ప్రసాద్ రావు, భాస్కర్ల రాజేశ్, బొమ్మ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నాయబ్రాహ్మణులకు ఇఎస్ఐ కార్డుల అందజేసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరూ ఇఎస్ఐ లో మెడికల్ ఇన్సూరెన్స్ తీసుకోవాలని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. శనివారం కుషాయిగూడ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులకు మంజూరైన ఇఎస్ఐ కార్డులను కార్పొరేటర్ చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మధు కుంట్ల వినోద్ నాయి, ప్రధాన కార్యదర్శి శివకుమార్, ట్రెజరర్ రాజు, ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, సంఘం నాయకులు జంపాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com




# చేనేతకారులకు మరింత చేయూత నివ్వాలి : ప్రియాంక సందూరి

## బంజారాహిల్స్‌లోని కళింగ కల్చరల్ హాలులో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన మొదలైంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: బంజారాహిల్స్ రోడ్ నెం.12లో కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శనను మిసెస్ ఇండియా విజేత 2025, ప్రియాంక సందూరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె హాలులో కొలువుదీరిన చేనేతకారులను వారి వస్త్ర ఉత్పత్తులను తిలకిస్తూ, వాటి తయారీ విధానం తెలుసుకుంటూ కలియదిరిగారు. భారతీయ సంస్కృతిలో పట్టు, హ్యాండ్‌లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ఆమె అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికీ వన్నె తగ్గలేదని నేటి తరం యువత కూడా హ్యాండ్‌లూమ్ ఉత్పత్తులను ఆదరిస్తున్నారని అన్నారు. ఎగ్జిబిషన్ నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ ప్రదర్శన 18వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతిపని బృందాలు తమ సిల్క్, హ్యాండ్‌లూమ్ చీరలు, డ్రెస్ మెటీరియల్ వంటి 75 రకాల వస్త్ర ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని తెలిపారు.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని పరామర్శించిన కేటీఆర్




దుండిగల్ మేజర్ న్యూస్ : ఇటీవల తన కాలుకు గాయమై చికిత్స పొందుతూన్న మేడ్చల్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని శనివారం బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారి రోజువారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని మళ్ళీ ప్రజాసేవలో నిమగ్నం అవ్వాలని ఆకాంక్షించారు.

# ఘనంగా కాసం వెంకటేశ్వర్లు పుట్టిన రోజు వేడుకలు

## ▶▶ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు, అభిమానులు, జాతీయ వాదులు

## ▶▶ ఉద్యమ నేత కాసమన్న ఉన్నత పదవులు ఆధిరోహించాలి : పోచంపల్లి గిరిధర్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః విధ్యార్ధి ఉద్యమ నేత, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, విధ్యార్ధి, యువజన నాయకులు, జాతీయ వాదులు పెద్ద ఎత్తున కాసం వెంకటేశ్వర్లును కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. విధ్యార్ధి దశలోనే విధ్యార్ధుల భవిష్యత్తుపై ఎన్నో ఉద్యమాలు చేసిన ఎబివిపి విధ్యార్ధి నాయకుడు, భారతీయ జనతా పార్టీ లోకి యువతను ఆహ్వానిస్తు వారికి ఆదర్శంగా నిలిచి, బిజెవైయం నాయకునిగా, భారతీయ జనతా పార్టీని సంస్థాగతంగా ముందుకు నడుపుతు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తన జీవితాన్ని పార్టీకి అంకితం చేస్తు ముందుకు సాగుతున్న కాసం వెంకటేశ్వర్లు రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి పార్టీకి, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని, భగవంతుడు ఆ దిశగా కాసం కు ఆయురారోగ్యాలు అందించాలని ఈ సందర్భంగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే, బిజెపి సీనియర్ నాయకులు పోచంపల్లి గిరిదర్, అభిమానులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కార్పోరేటర్ నర్సింహ్మారెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే పోచంపల్లి గిరిధర్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కల్వ బాల్‌రాజ్, సోషల్ మీడియా కన్వీనర్ తడకమళ్ల రవికుమార్, ఎర్రగిన్నెల సురేష్‌బాబు, శ్రీధర్‌నాయుడు తదితరులు ఉన్నారు.

# నందనవనం పార్క్‌కు నేమ్ బోర్డు ఏర్పాటు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నందనవనం పార్కులో కనీస వసతులు, అభివృద్ధి లేక వెలవెలబోతోందని, ఆహ్లాదం పంచేలా పార్కును అన్ని విధాల అభివృద్ధి చేసిన నాయకులకు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం ప్రగతి నగర్ లోని నాలుగవ డివిజన్ నందనవనం పార్క్ నందు, పార్క్ నేమ్ బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పార్క్ అభివృద్ధి పనులకు అన్ని విధాలుగా సహకరిస్తున్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, ఎన్‌ఎంసీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఎన్‌ఎంసీ కమీషనర్ సాబీర్ అలీ, ఎన్‌ఎంసీ సిబ్బందికి స్థానిక ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 4 వ డివిజన్ నాయకులు సురేంద్ర కుమార్ యాదవ్, నారాయణ రెడ్డి, యుగందర్ రెడ్డి, శివ కుమార్, సుబ్బు, పవన్, రమేష్ చంద్రశేఖర్, రామారావు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయం : బాబా ఫసియుద్దీన్



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్..తన జన్మదిన వేడుకల్లో భాగంగా సామాజిక సేవలో పాలుపంచుకుంటు సీసీ టీవి కెమెరాల ఏర్పాటు ముందుకు వచ్చిన సయ్యద్ ఖయ్యూం అభినందనీయుడు అని బోరబండ డివిజన్ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ తెలిపారు. డివిజన్ పరిధిలోని భరత్‌నగర్ బస్తీ అధ్యక్ష్యులు సయ్యద్ ఖయ్యూమ్ జన్మదినం సందర్భంగా బస్తీలో సీసీ టీవి కెమారాలు ఏర్పాటు చేశాడు. ఈ మేరకు శనివారం రాత్రి బోరబండ పీఎస్ ఎస్‌హెచ్‌ఓ సురేందర్‌తో కలిసి బాబా ఫసియూద్దీన్ కెమెరాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ భద్రత దృష్ట్యా ఆర్ధికంగా అవకాశం ఉన్న ప్రతీ వ్యాపారస్తుడు అలాగే ఇంటి యజమానులు సీసీ కెమెరాల ఏర్పాటు ముందుకు రావాల్సిన అవసరముందని సూచించారు. సీఐ సురేందర్ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యుల భద్రతతో పాటు నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ముఖ్యభూమిక పోషిస్తున్నాయి ఈ మేరకు ప్రతీ వక్కరు తమతమ ఇంటి వద్ద సీసీ టీవి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగుల్ మీర, కాంగ్రెస్ పార్టీ నేతలు కాసుల మహేష్ గౌడ్, ఆనంద్ కుమార్, దేవేందర్, బాలరాజు గౌడ్, రవీందర్, మహేందర్ గౌడ్, ఆజం, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

# పీచర సునీతారావు స్మారక చతుర్ధ వార్షికోత్సవం



## సాహిత్య పురస్కార ప్రదానోత్సవం

రవీంద్రభారతి, మేజర్‌న్యూస్: పీచర సునీతారావు స్మారక చతుర్ధ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో ఘనంగా సాహిత్య పురస్కారాలు జరిగాయి. ఈకార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రముఖ సాహితీవేత్త సంగంభట్ల నరసయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సాహితీ వేత్త సుంరిరెడ్డి నారాయణరెడ్డి, నవతెలంగాణ సంపాదకులు కె.ఆనందాచారి, ప్రముఖ సాహితీవేత్త తిరునగరి దేవకీదేవి, పాలపిట్ట సంపాదకులు గుడిపాటి వెంకటేశ్వర్‌రావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చెమన్‌సింగ్, ప్రముఖ సాహితీవేత్త బెల్లంకొండ సంపత్‌కుమార్, ప్రముఖ కవి, కమిటీ సలహాదారులు వేముగంటి మురళీకృష్ణ, రహదారులు, భవనాలు మాజీ చీఫ్ ఇంజనీర్ పి. రవీందర్‌రావు ఈ సభలో పాల్గొన్నారు. కవిత్వం తండా హరీష్‌గౌడ్, గాలిలోన చోట కవితా సంపుటి కథ .. పిన్నంశెట్టి కిషన్, లేంబాళ వాటిక కథలు –కథా సంపుటి, కథ : జాడా సుబ్బారావు, మంచుకింద ఉక్కపోత–కథా సంపుటి డాక్టర్ శ్రీమతి మారోజు దేవేంద్ర, తెలంగాణ కథ వర్తమాన జీవన చిత్రణ– వ్యాస సంపుటి అభినందనలతో పి. శ్రీనివాసరావు, జె. గౌతంరావు, పి. అమరేందర్‌రావు, పి. వెంకటనర్సింహారావు, టి. మన్మోహన్‌రావు, జె. బాలచందర్, రాజమహేందర్‌రెడ్డి వెంకటరమణ, చిన్న బక్కప్ప, విజిటింగ్ ప్రొఫెసర్ తెలుగు విశ్వవిద్యాలయం, పురస్కార కమిటీ కన్వీనర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్‌రాజు తదితరులు పీచన సునీతరావు ఫౌండేషన్ చైర్మన్ పి. విజయేందర్‌రావును గత నాలుగు సంవత్సరాలుగా సునీతరావు పుట్టిన రోజు సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడారు. భవిష్యత్తులో కూడా మే 10వ తేదీన పుట్టిన రోజును పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సునీతరావు స్మారక ఫౌండేషన్ వ్యవస్థాపకులు పి. విజయేందర్‌రావు తెలిపారు.